



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 10 నవంబర్ 2025 : పేజీలు 8




# బిజెఎంసిలో ఘోరం!

- చిన్నారిపై వీధి కుక్కల దాడివిషమంగా చిన్నారి పరిస్థితి
- సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించిన పెడచెవిన పెడుతున్న యంత్రాంగం
- వీధి కుక్కల దాడిలో ఇంకా ఎంత మంది ప్రాణాలు కోల్పోవాలి!

**గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 09)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ శ్రీ బాలాజీ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేశాయి. వీధి కుక్కలు ఎక్కడ పడితే అక్కడ కరిచాయి చిన్నారి



మిగతా 2లో

# ఎందుకీ నిర్లక్ష్యం...!

- ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?
- చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్
- రెండేళ్ల క్రితమే 100 పడకల నిర్మాణంకు రూ. 17.50 కోట్లు మంజూరు
- ఆసుపత్రి నిర్మాణంపై పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- షాద్‌నగర్, ఆమనగల్లులో చివరి దశకు ఆసుపత్రి నిర్మాణం
- పేరుకే అప్‌గ్రేడ్..ఆసుపత్రుల్లో కొరడిన సౌకర్యాలు
- గ్రామీణులకు అందుబాటులో లేని జిల్లా ఆసుపత్రి



చేవెళ్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్



ఇంజక్షన్ గది లేకపోవడంతో స్టూల్‌పై కూర్చోబెట్టి ఇంజక్షన్ చేస్తున్న ట్రైనీ నర్స్

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు ఆద్వానంగా మారాయి.అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం కావడం లేదు. జిల్లాలోని చేవెళ్ల, షాద్‌నగర్, హయత్‌నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం, శంషాబాద్, యాచారంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కొనసాగుతోన్నాయి. ఈ సెంటర్లన్నీ అప్‌గ్రేడ్ చేసినా వాటి స్థాయి పెరగేలేదు. రెండేళ్ల క్రితం చేవెళ్లతో పాటు షాద్‌నగర్, ఆమనగల్లు ఆసుపత్రుల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. షాద్‌నగర్, ఆమగనల్లు ఆసుపత్రుల నిర్మాణ ప్రక్రియ తుది దశకు చేరుకున్నాయి. కానీ.. చేవెళ్ల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి పునాధిరాయి కూడ పడలేదు. జిల్లా అసుపత్రి గ్రామీణ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేవు.



రేకుల షెడ్డులో కొనసాగుత ఉన్న ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్



ఇరుకు గదిలో కొనసాగుతున్న డయోగ్నస్టిక్ సెంటర్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 09) :

4లో

# దూసుకుపోతున్న లారీలు... బెంబేలెత్తుతున్న స్థానికులు

- ఆయిల్ ట్యాంకర్ లారీల ఓవర్‌లోడ్‌తో దారి మొత్తం గుంతలు
- దెబ్బతింటున్న కోట్ల రూపాయలతో వేసిన రోడ్డు
- లారీల చక్రబంధనంలో గ్రామస్థులు
- రాత్రి, పగలు తేడా లేకుండా హారన్ల మోత
- అడ్డుకోని అధికారులు..
వైబ్రేషన్‌కు గురవుతున్న రోడ్డు పక్క ఇండ్లు



**మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 09) :** మండలంలోని నోముల గ్రామంలో ఉన్న తిరుమల ఆయిల్ కంపెనీకి వచ్చే ఆయిల్ ట్యాకర్‌లు నిత్యం పగలు, రాత్రి అనక ఇష్టారాజ్యంగా ఓవర్‌లోడ్‌తో, అధిక వేగంతో జనావాసాల మధ్య నుండి దూసుకుపోతున్న లారీలతో జనం

మిగతా 2లో

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి దందా ఉధృతి

- మధ్యవర్తులదే ఆధిపత్యం
- ఉన్నతాధికారుల మౌనం ఆందోళన
- ఏసీబీ దాడులూ ఫలించకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 9):** మేడ్చల్ జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజాసేవకు కేంద్రాలుగా కాకుండా అవినీతి అడ్డాగా మారాయి. ప్రజలకు నేరుగా

మిగతా 2లో



# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి దందా ఉధృతి

*మొదటిపేజీ తరువాయి...*

అధికారులు సేవలందించడం దాదాపు అసాధ్యం. మధ్యవర్తుల ద్వారానే రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయి. "లంచం లేకపోతే పని జరగదు" అన్న భావన ప్రజల్లో బలంగా స్థిరపడింది.

**ప్రతి పనికీ 'ఫిక్స్‌డ్ రేటు':**

మేడ్చల్ జిల్లాలో మొత్తం 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటిలో ప్రతి చోటా మామూల్ల వసూళ్లు పద్ధతిగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ రిజిస్ట్రేషన్లకు రూ.05 వేల నుండి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారు. పెద్ద రిజిస్ట్రేషన్లకు రూ.లక్ష వరకు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. వెంచర్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రేటు మరింత ఎక్కువగా ఉంది. ప్లాటుకు రూ.10 వేల నుండి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అనుమతిలేని లేఅవుట్లకు అయితే ఈ రేటు రూ.50 వేల పైబడి ఉందని సమాచారం. మార్కెట్ విలువ పెరిగే కొద్దీ మామూలు కూడా పెరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ లేఅవుట్లకూ రిజిస్ట్రేషన్లు:**

నాన్ లేఅవుట్, ఓపెన్ ప్లాట్లు, చెరువులు, అసైన్డ్ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు సులభంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్లాటుకు రూ.20 వేల చెల్లిస్తే చాలు ఎలాంటి అభ్యంతరం లేకుండా రిజిస్ట్రేషన్ పూర్తవుతోందని స్థానికులు చెబుతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి.

**ఏసీబీ దాడులూ వృథా:**

ఇటీవల కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 15 మంది డాక్యుమెంట్ రైటర్లు పట్టుబడటం విశేషం. అయినప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాలేదు. అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు కలిసి కొత్త మార్గాల్లో దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజల ఫిర్యాదులపై ఉన్నతాధికారులు మౌనంగా ఉండిపోవడం నిరాశ కలిగిస్తోంది.

**చార్టర్‌లో వాగ్దానం – కార్యాలయంలో వసూళ్లు:**

ప్రభుత్వం ప్రకటించిన సిటిజన్ చార్టర్ ప్రకారం,

– భూముల రిజిస్ట్రేషన్ 24 గంటల్లో పూర్తవ్వాలి
– ఈసీ, మార్కెట్ విలువ సర్టిఫికేట్ ఒక గంటలో ఇవ్వాలి
– పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్ గంటలో పూర్తి కావాలి

అయితే ఇవి పేరుకే పరిమితం అయ్యాయి. అదనపు చెల్లింపులు లేకుండా ఏ పని జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. "మామూలు" చెల్లిస్తే పని త్వరగా పూర్తి అవుతోంది. లేకపోతే వారాల తరబడి ఆలస్యం అవుతోందని బాధితులు చెబుతున్నారు.

**అసలు రిజిస్ట్రేషన్ విధానం ఇలా ఉండాలి:**

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా, పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

1. **అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలి:** ఆధార్, పాన్, పాత పత్రాలు, ఈసీ, ట్యాక్స్ రసీదులు.
2. **ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్:** తెలంగాణ రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ వెబ్‌సైట్‌లో స్లాట్ బుక్ చేసి, ఫీజులు చెల్లించాలి.
3. **కార్యాలయంలో హాజరు:** ఇద్దరు సాక్షులతో బీయోమెట్రిక్, సంతకాలు చేయాలి.
4. **రిజిస్ట్రేషన్ పూర్తి:** రసీదు ఆధారంగా 24 గంటల్లో రిజిస్టర్ చేసిన పత్రం అందజేయాలి.

ఈ విధానం ప్రకారం మధ్యవర్తులు అవసరం లేదు. ఎవరైనా లంచం కోరినా, వసూలు చేసినా ప్రజలు ఏసీబీ లేదా విజిలెన్స్ అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.

**ఉన్నతాధికారుల మౌనం ఆందోళన**

జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో అవినీతి జరుగుతుండగా ఉన్నతాధికారులు మౌనంగా ఉండిపోవడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. ఏసీబీ దాడుల తర్వాత కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహం పెంచుతోంది. "అధికారులే మౌనంగా ఉంటే ప్రజలకు న్యాయం ఎక్కడి నుంచి లభిస్తుంది?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల స్పందన**

"ప్రభుత్వ ఫీజులు చెల్లించినా పని జరగడం లేదు. అదనంగా ఇవ్వకపోతే ఫైల్ ముందుకు కదలదు. రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజాసేవకు కాదు, లాభ దాయమైన దందాకు కేంద్రాలుగా మారాయి."

**స్థానిక ప్రజలు**

## బిజెఎంసిలో ఘోరం!

*మొదటిపేజీ తరువాయి...*



అర్ధనాదాలు కేకలతో చుట్టుపక్కల వాళ్ళు రావడం తో చిన్నారి బ్రతికిపోయింది. ఒక్క క్షణం ఆలస్యమైనా చిన్నారి మాంసం ముద్దుల మిగిలిపోయేది అని స్థానికులు తెలిపారు. ఇలా వీధి కుక్కల దాడిలో బలైపోవడం కొత్త ఏమీ కాదు. గతంలో కూడా చాలా జరిగాయి అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం మాత్రం కావడం లేదు. శనివారం ఉదయం చిన్నారిని కరిచిన కుక్క అదే రోజు ఉదయం ఒక మహిళను కరవడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు సకాలంలో రాకపోవడం వలన. ఆ శునకాలే సాయంత్రం చిన్నారిపై దాడికి తెగబడ్డాయి. అధికారులు సకాలంలో స్పందించినట్లయితే దుర్ఘటన చోటు చేసుకుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒకపక్క సర్వోన్నత న్యాయస్థానం వీధి కుక్కల నియంత్రించాలని హెచ్చరిస్తున్నప్పటికీ. అధికారులు ఇవేమీ పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. సాయంత్రం అయ్యిందంటే చాలు వీధిలోనుండి వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నామని తెలిపారు. చిన్నారులు ఇంటిముందు ఆడుకుంటున్నారంటేనే తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారు అని. ఏక్కడి నుండి వీధి కుక్కలు వచ్చి తమ చిన్నారిపై దాడి చేస్తాయని భయభ్రాంతులకు గురవుతున్నారు అని ఉద్ఘాటించారు. తూతూ మంత్రంగా వీధి కుక్కల కూని ఆపరేషన్లుప్రతి సంవత్సరం వీధి కుక్కల నియంత్రణకు లక్షల రూపాయలు వేచిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఫలితం శూన్యంగా ఉంది. వీధి కుక్కలకు కూని ఆపరేషన్లు చేయించాలని లక్షల రూపాయల ఖర్చు చేస్తున్నాము అని చెప్పుకునే అధికారులు. కూని ఆపరేషన్లు సక్రమంగా చేసి ఉంటే కార్పొరేషన్ లో ఇన్ని వీధి కుక్కలు ఇలా పెరిగాయి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు? ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు.

## దూసుకుపోతున్న లారీలు.. బెంబేలెత్తుతున్న స్థానికులు

*మొదటిపేజీ తరువాయి...*

బెంబేలెత్తిపోతున్నారు. గ్రామంలోని ప్రధాన దారి గుండా అధిక లోడ్‌తో వెళ్తున్న లారీలతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలోని ప్రధాన దారి గుండా రద్దీ ఎక్కువగా ఉండే రోడ్ మీద ఓవర్ లోడ్ ఆయిల్ ట్యాంకర్ లారీలతో రోడ్డంతా పాడవుతూ..దుమ్ము రేగుతూ జనానికి అవస్థలు తప్పడం లేదని అంటున్నారు. అధిక లోడ్‌తో వస్తున్న లారీలను చూసి ప్రజలు భయపడిపోతున్నారు. ఈ రోడ్డుపై విద్యార్థులు పాఠశాలకు వెళుతుంటారని, విద్యార్థులు కూడా భయాభ్రాంతులకు గురౌతున్నారని తెలిపారు. గ్రామంలో సాధారణ రవాణ కోసం వేసిన రోడ్డుపై 50, 60 టన్నుల బరువుతో వెళ్తున్న ఈ భారీ వాహనాలతో రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతుందని గ్రామస్థులు తెలిపారు. గ్రామ ప్రధాన దారి గుండా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీలను సంబంధిత అధికారులు నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. ఓకటా.. రెండా .. ఒకే సారి వందలా లారీలు గ్రామాన్ని చుట్టముడుతున్నాయి. హారన్ల మోతతో హడలెత్తిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. లారీలు వెళ్లినప్పుడల్లా వైబ్రేషన్ వచ్చి రోడ్డు పక్కన ఇండ్లు వణికిపోతున్నాయని, రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్డు ధ్వంసం అవుతుందని తెలిపారు. ఈ ఆయిల్ ట్యాంకర్ లారీల అధిక లోడ్‌తో వస్తున్న సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడానికి కారణం ఏంటి? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ లారీల వల్ల రోడ్డంతా పాడైపోయి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంటే చోద్యం చూడటం తగదని అంటున్నారు.

**20 టన్నులు దాటితే రోడ్డు దెబ్బతింటుంది :**
**ఎం. మల్లారెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ, మంచాల**



గ్రామంలో వేసిన రోడ్డు 25 టన్నుల బరువు వాహనాలను మాత్రమే తట్టుకోగలవు. ఆపై అధిక బరువు గల వాహనాలు తిరిగితే రోడ్డు ధ్వంసం అవుతుంది. 40 టన్నులకు పైగా బరువుతో ఆయిల్ ట్యాంకర్ లారీలు తిరగడం వలన రోడ్డు ధ్వంసం అవుతుంది.


**రోడ్డు పక్కన ఉన్న ఇండ్లకు వైబ్రేషన్ వస్తుంది.**
**పల్లాటి ప్రశాంత్, గ్రామస్థుడు**



మా ఇల్లు రోడ్డు పక్కనే ఉంది. ఆయిల్ కంపెనీకి సంబంధించిన లారీలు పగలు అనక, రాత్రి అనక ఓవర్ లోడ్‌తో అతి వేగంతో రోడ్డు గుండా వెళ్లున్నందున రోడ్డు పక్కనే మా ఇంటికి వైబ్రేషన్ వస్తుంది. గ్రామంలో నుండి ఆయిల్ ట్యాంకర్ లారీలు రాకుండా చర్యలు తీసుకోవాలి.

## దోమ మండల కేంద్రంలో అన్లైన్ సెంటర్ పేరుతో అక్రమాలు

- ఈసిలు పోర్జరీ చేస్తూ జనాలను మోసం చేస్తున్న సి ఎస్ సి సెంటర్ నిర్వాహకులు
- మీ సేవ లాగిన్ల తో అడ్డగోలుగా వెలుస్తున్న సి ఎస్ సి సెంటర్లు
- చోద్యం చూస్తున్న అధికారులు



TSGGDE 72943841

GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT
STATEMENT OF ENCUMBERANCE ON PROPERTY

App No : 631276
MeeSeva App No : ECM022412358627
Date : 18-Aug-25
Statement No : -201883492

Sri/Smt.: ABDUL HAFEEZ BEE : having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property
VILLAGE: DOMA ,House No: , ., VILLAGE: DOMA,Survey No : 60/58B, East: OTHERS West: OTHERS South: OTHERS North: OTHERS
A search is made in the records of SRO(s) of PARIGI relating there to for 30 years from 01-01-1995 To 18-08-2025 for acts and encumberances affecting the said property and that on such search the following acts and encumberances appear

NIL EC.

Certified By
Name: BENDE SRINIVAS
Designation:
SUBREGISTRAR

ECM022412358627

**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 09):** రెవెన్యూ ఆఫీస్ పక్కన మీసేవ లాగిన్లతో అడ్డగోలుగా వెలుస్తున్న అక్రమ సి ఎస్ సి ఆన్లైన్ సెంటర్ డబ్బాలు ఈ సి లు పోర్జరీ చేస్తూ జనాలకు కుచ్చుటోపి పెడుతున్న రెవెన్యూ గేటు పక్కన ఉన్న సిఎస్ సి సెంటర్ నిర్వాహకులుదోమ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మీసేవ లాగిన్ పేరుతో ఈసిలు ఫోర్జరీ చేస్తూ జనాలకు కుచ్చుటోపి పెడుతున్నారు.లోన్లు ఉన్న కూడా లేనట్లు ఎడిటింగ్ చేస్తూ వేల రూపాయలు దండుకుంటున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాన్ని ముక్కలు ముక్కలుగా ఆక్రమించుకొని ఎవరికి వారే దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వీరిపై ఎవరికి అజమాయిషి లేకుండా పోయింది. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి రుసుము చెల్లించకుండా ఈ విధంగా ఆక్రమణలకు పాల్పడుతున్నా రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.వారి నుంచి కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అక్రమ షాపులను తొలగించకుండా అవి ఏర్పాటు చేసుకునే వారిని ప్రోత్సహిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్న లీలలపై జిల్లాధికారులకు సమాచారం ఇచ్చిన ఏ మాత్రం పట్టిచుకోవటం వెనుక అంతర్యామేమి అని సామాన్య ప్రజలు మండి పడుతున్నారు.

# జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో
# ఉచిత మెగా వైద్య శిబిరం

● 227 మందికి వైద్య సేవలు
● 17 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు






**కీసర,మేజర్ న్యూస్ (నవంబర్, 9):** కీసర మండలంలోని జే ఎన్ ఎన్ యూ ఆర్ ఎం కాలనీ (రాంపల్లి%-%దాయర ప్రాంతం) లో ఆదివారం రోజు ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఈసీఐఎల్, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, కుషాయిగూడ నవోదయ సంక్షేమ వేదిక సంయుక్తంగా, సీటీయూ కీసర మండల కమిటీ సహకారంతో నిర్వహించింది.

ఈ శిబిరాన్ని నవోదయ వేదిక సంక్షేమ ప్రతినిధి శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. రాబోయే రోజుల్లో మరిన్ని శిబిరాలను నిర్వహించే ప్రయత్నం చేస్తాం" అన్నారు.

పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ చనమోలు వరప్రసాద్ మాట్లాడుతూ, "పేదలకు రెగ్యులర్‌గా కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తూ, అవసరమైన స్పెక్ట్స్ కూడా అందిస్తున్నాం" అన్నారు.

సీటీయూ కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ, "కార్మికుల కాలనీల్లో త్వరలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు కూడా నిర్వహిస్తాం" అని తెలిపారు.


శిబిరంలో కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ వైద్యులు కళ్లపరీక్షలు, దమ్మాయిగూడ పద్మ సాయి డెంటల్ క్లినిక్ డాక్టర్ దినేష్ బృందం దంత పరీక్షలు, డాక్టర్ దేవిక (%ళాబె%) జనరల్ చెకప్‌లు నిర్వహించారు.

మొత్తం 227 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వివిధ పరీక్షలు చేయించుకున్నారు. అందులో 17 మంది పేదలకు కాటరాక్ట్ ఆపరేషన్లు త్వరలో ఉచితంగా చేయనున్నారు. పాల్గొన్న వారందరికీ మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంప్ కన్వీనర్ సునీల్ కుమార్, ట్రస్ట్ నాయకులు జీవి రావు, కాలనీ వెల్ఫేర్ నాయకులు సుదర్శన్, మంగ్ల నాయక్, బానోత్ లక్ష్మణ్, పద్మయ్య, చంద్రయ్య, చారి, సరోజ, ముత్యాలు, చంద్రకళ, పల్లవి, సుల్తానా, కళ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వ్యాఖ్యాలను వక్రీకరించారు

● బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, వికారాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్‌లు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 09): చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, వికారాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్‌లు అన్నారు. ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అప్పా జంక్షన్‌నుండి మన్నెగూడ వరకు ఉన్న రోడ్డుపై మాట్లాడిన మాటలను పలువురు వక్రీకరించారని తెలిపారు. రోడ్డు వంకర టింకరా ఉంటే ప్రమాదాలు ఎక్కువ అవుతాయనే ఉద్దేశ్యంతో ఎంపి మాట్లాడినట్లు తెలిపారు. కాని కొందరు కావాలని ఈ విషయాన్ని రాద్దాంతం చేస్తున్నారని తెలిపారు. ఈ రోడ్డును నిజాం కాలం నాటి ఏర్పాటు చేసిన రోడ్డు అని ఇది ఎడ్లకు వేసుకుంటూ వంకరా వేసినట్లు వారు తెలిపారు. అందుకు గాను మన్నెగూడ నుండి అప్పాజంక్షన్ వరకు కల్వర్టులు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ విధంగా ఎడ్లకి రోడ్డు వేయడం ద్వారా రోడ్డు వంకర టింకరగా మారినట్లు తెలిపారు. అయితే ఎంపి పై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని వారి కుంటుంబం నుండే గతంలో మంత్రి పదవులు అనుభవించి కూడా ఇక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ఎందుకు విఫలం అయ్యారో తెలుపాలని అన్నారు. ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నానని తెలిపారు. ఎంపిపై అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే మంజూర్ చేయాలి

### ఎస్టీయు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్

**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 9):** ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూర్ చేయాలని ఎస్టీయు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ అన్నారు. కాచిగూడ హైదరాబాద్‌లో జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల్లో జీహెచ్ఎం పోస్టులు మంజూర్ చేయాలన్నారు. అదే విధంగా ప్రైమరీ స్కూల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూర్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్ జీపీఎఫ్ నిదుఉల టీఎస్‌జీఎల్ఐసీ నిధులు సరెండర్ లీవ్‌లు లాంటి అన్నీ రకాల పెండింగ్ బిల్లులను మంజూర్ చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకనుగుణంగా నూతన డీఎస్సీని వెంటనే ప్రకటించి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు బేసిక్ పే కల్పిస్తూ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డ్రు డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు యం.పాండు, రాష్ట్ర కౌన్సిలర్‌లు పవన్‌కుమార్, ఎండీ.షఫీ తదితరులు పాల్గొన్నారు.

## కీసర ఆర్డీవో కార్యాలయం వద్ద గుడిసెవాసుల ధర్నా...
### హాజరు కానున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

**కీసర,మేజర్ న్యూస్ (నవంబర్,09):** గృహ స్థలాల కేటాయింపు సమస్యపై తెలంగాణ గుడిసె వాసుల సంఘం ఆధ్వర్యంలో నేడు సోమవారం రోజు కీసర ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ధర్నా జరుగనుంది. సుమారు 100 మంది సభ్యులు ఇందులో పాల్గొననున్నారు. ఘట్‌కేసర్ మండలంలోని కావవాని సింగారం గ్రామంలో గృహ నిర్మాణానికి 1500 మందికి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఆ నిర్ణయం అమలులోకి రాకపోవడంతో సంఘం ఈ ధర్నా చేపడుతోంది.

ఈ కార్యక్రమానికి లోక్‌సభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ధర్నా నిర్వహణకు సంబంధించి కీసర పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు పోలీసు అనుమతి కోసం లేఖ సమర్పించినట్లు సంఘం ప్రతినిధులు వెల్లడించారు.

## చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో
## సత్యనారాయణ వ్రతాలు ఘనంగా...



### భక్తుల సందోహంతో
### ఆలయ ప్రాంగణం కళకళ

**కీసర,మేజర్ న్యూస్ (నవంబర్ 9):** కార్తీక మాసం సందర్భంగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రత లు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి వ్రతాల్లో పాల్గొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించిన భక్తులు ఆలయం వెలుపల ఉన్న సప్తవృక్షాలు, నాగదేవత దగ్గర కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ ప్రాంగణం భక్తి స్ఫూర్తితో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్, ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# ఎందుకీ నిర్లక్ష్యం..!

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 09) :**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు అద్వానంగా మారాయి. అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం కావడం లేదు. జిల్లాలోని చేవెళ్ల, షాద్‌నగర్, హయత్‌నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం, శంషాబాద్, యాచారంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు కొనసాగుతోన్నాయి. ఈ సెంటర్లన్నీ అప్‌గ్రేడ్ చేసినా వాటి స్థాయి పెరగేలేదు. రెండేళ్ల క్రితం చేవెళ్లతో పాటు షాద్‌నగర్, ఆమనగల్లు ఆసుపత్రుల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. షాద్‌నగర్, ఆమగనల్లు ఆసుపత్రుల నిర్మాణ ప్రక్రియ తుది దశకు చేరుకున్నాయి. కానీ.. చేవెళ్ల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి పునాధిరాయి కూడ పడలేదు. జిల్లా అసుపత్రి గ్రామీణ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేవు.

1997 సంవత్సరం కంటే ముందు చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గవర్నమెంట్ సివిల్ ఆసుపత్రిగా ఉండేది. అప్పుడు కేవలం 6 పడకలతో డీఎంహెచ్‌వో పరిధిలో ఉండేది. తర్వాత 1998లో రాష్ట్ర వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వెళడంతో 20 పడకలకు అప్‌గ్రేడ్ అయ్యింది. దీని తర్వాత 50 పడకలకు అప్‌గ్రేడ్ కావడంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మారింది. 100 పడకల ఆసుపత్రిగా (ఏరియా ఆసుపత్రిగా) 2022 సంవత్సరంలో గత ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. ఆసుపత్రి నిర్మాణం కోసం రూ. 17.50 కోట్లు మంజూరు చేసింది. కొత్తగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించేందుకు స్థల సేకరణ అధికారులకు పెద్ద తలనొప్పింగా మారింది. ప్రస్తుతం కొనసాగుతున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోనే నిర్మించాలా? లేదా జంగం గుట్ట వద్ద నిర్మించాలనే విషయంపై ఇటు అధికారులు, ప్రజా ప్రతినిధులు తర్జనభర్జన పడుతోన్నారు. దీనిపై క్లారిటీ రావడం లేదు. రెండేళ్ల క్రితం నిధులు మంజూరైనప్పటికీ... ఆసుపత్రి నిర్మాణానికి పూనాది రాయి కూడ పడలేదు. తీవ్ర జాప్యం జరుగుతోంది. ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తోన్నాయి.

**ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు..**
చేవెళ్లకు ఏరియా ఆసుపత్రి మంజూరైన ఫలితం లేకుండా పోతోంది. 50 పడకల ఆసుపత్రిగానే కొనసాగుతోంది. 100 పడకలకు అవరపడే డాక్టర్లు, వైద్య సిబ్బంది లేక పోవడంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.

**ఆసుపత్రి నిర్మాణానికి అడ్డు కట్ట వేస్తుంది ఎవరు?**
చేవెళ్లలో ఓ ప్రైవేట్ మెడికల్ కళాశాల కొనసాగుతోంది. 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తే.. రోగుల సంఖ్య తగ్గుతుందన్న ఉద్దేశంతో చేవెళ్ల ఏరియా ఆసుపత్రి నిర్మాణం ఆపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఏరియా ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరై రెండేళ్లు గడుస్తున్నా.. స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తోన్నాయి. మెడికల్ కళాశాల అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీది కావడంతో నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తోన్నాయి.

**100 పడకలు ఉండి ఉంటే..?**
ఈనెల 2వ తేదినా మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం విధితమే. ఈ ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. సుమారు 30 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోపట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, లలితా ఆసుపత్రి, హైదరాబాద్, వికారాబాద్, తాండూరు ఆసుపత్రులకు తరలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయి ఉంటే.. ఇక్కడే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకార్యలు అందించేందుకు అవకాశం ఉండేదంటున్నారు.

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయిలోనే...**
చేవెళ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయిలోనే కొనసాగుతోంది. భవనం చిన్నదిగా ఉండటంతో 50 పడకలు ఉండాల్సిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 38 పడకలే ఉన్నాయి. 20 డాక్టర్ పోస్టులు మంజూరు ఉంగా 10 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. ఇంకా 10 డాక్టర్ పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. డిప్యూటీ సివిల్‌సర్జన్, డిప్యూటీ సివిల్‌సర్జన్ ఆర్‌ఎంవో, 8 సివిల్ అసిస్టెంట్ సర్జన్ డిపూయటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 10 మంది డాక్టర్లు స్థానికంగా అందుబాటులో ఉండటం లేదు. నగరం నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ముగ్గరు సర్జన్లు, 5 మంది డిప్యటీ సవిల్ సర్జన్లు విధులు నిర్వహిస్తున్నారు. జీవిఎంవో నాగరాజు ఆమనగల్లుకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఇక్కడ పనిచేయాల్సిన గైనకాలజిస్టు విద్య రాజేంద్రనగర్‌కు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ప్రస్తుతం చిన్న పిల్లల డాక్టర్ ఆసుపత్రి సూపరిండెంట్‌గా కొనసాగుతున్నారు. ఆసుపత్రికి ఆర్థోపెడిక్, ఫోనెన్సిక్ డాక్టర్, కంటి వైద్యుడు, జనరల్ సర్జన్ ఫోస్టులు అవసరం ఉన్నాయి.

**డెంటల్ డాక్టర్ అక్కస్ ఎక్కడా?**
కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డెంటల్ డాక్టర్ ఉన్నప్పటికీ... డెంటల్ కుర్చీ లేదు. ఆ డాక్టర్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో ఎవరికీ అంతుచిక్కడం లేదు. డెంటల్ డాక్టర్ ఉన్నప్పటికీ.. అందుకు అవసరమైన చైర్, పరికరాలను తెప్పించుకోవాల్సి ఉండగా.. డ్యూటీకి.. వస్తున్నామా? నెలకు జీతం తీసుకుంటామా లేదా అనే విధంగా నిర్వహణ జరుగుతోంది.

**హోమియో ఆసక్తి..!**
చేవెళ్ల ప్రజలు హోమియో ఆసుపత్రిపై ఆసక్తి చూపుతున్నారు. పేరుకే చేవెళ్ల పార్లమెంట్ హెడ్ క్వాటర్ అయినప్పటికీ.. ఇప్పటి కమ్యూనిటీ హెల్ సెంటర్‌లో హోమియో డాక్టర్, ఆసుపత్రి లేదు. చేవెళ్ల ప్రజలు హోమియో డాక్టర్‌ను కోరుకుంటున్నారు.

**పెరుగుతున్న ఓపి..**
పస్తుతం ఓపి సంఖ్య వివపరీతంగా పెరిగింది. రోజుకు 350–400 వరకు ఉంటుంది. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో సంత ఉంటంతో రోగుల సంఖ్య ఆ రోజు మరింత ఎక్కువగా ఉంటుంది. మెరుగైన వైద్య సౌకర్యం అందకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు.

**రోగిని కూర్చోబెట్టే ఇంజక్షన్!**
కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మహిళలకు, పురుషులకు వేర్వురుగా ఇంజక్షన్ గది ఉండాలి. మంచంపై పడుకోబెట్టి ఇంజక్షన్ చేయాలని.. కానీ నిలబడి, స్టూల్‌పై క్చూబెట్టి ఇంజక్షన్ చేస్తున్నారు. దీంతో రోగులు ఇబ్బందులు పడుతన్నారు.

**పెరుగుతన్న డయాలసిస్ కేసులు..**
రోజు రోజుకు డయాలసిస్ రోగులు పెరుగుతున్నారు. ఐదు పడకల్లో మూడు షిఫ్టులు 15 మందికి డయాలసిస్ చేస్తున్నారు. కొత్తగా డయాలసిస్‌కు వచ్చే రోగులకు కనీసం ఫ్రిస్టలా చేసేందుకు డాక్టర్ లేదు. దీని కోసం నగరానికి పరుగులు తీస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫ్రిస్టలా చేయించుకునేందుకు 20 వేలకు పైగా ఖర్చు పెడుతున్నారు.

**కరువైన సౌకర్యాలు..**
ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సౌకర్యాలు కొరవడ్డాయి. ప్రత్యేకంగా మరుగుదొడ్లు, మూత్ర శాలలు లేవు. స్టాఫ్ నర్స్, వైద్యులు విశ్రాంతి తీసుకునేందుకు గదులు లేవు. 5 పడకలతో డయాలసిస్ కేంద్రం కొనసాగుతోంది. డాక్టర్, సిబ్బంది ఇరుకు గదిలోనే ఉంటున్నారు.

**రక్తం కోసం పరుగులు..**
చేవెళ్ల ఆసుపత్రిలో ఆపరేషన్ల సంఖ్య పెరుగుతోంది. ఆపరేషన్ సమయంలో పేషెంట్‌కు రక్తం అవసరమైతే.. వికారాబాద్‌లోని ఏరియా ఆసుపత్రి కానీ.. లేదంటే.. హైదరాబాద్‌లోని వివిధ బ్లెడ్ బ్యాంకులకు పరుగులు పెట్టాల్సి వస్తుంది. చేవెళ్లలోనే రోగులకు అందుబాటులో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**టిహబ్ లేక ఇక్కట్లు..!**
జాతీయ వైద్య ఆరోగ్యమిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పథకంలో భాగంగా తెలంగాణ డయాగ్నోటస్టిక్ హబ్ సేవలు 2018లో ప్రారంభించింది. తొలుత హైదరాబాద్‌కే పరిమితమైన ఈ సేవలను ఆ తర్వాత అన్ని జిల్లాలకు విస్తరింయాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని నిరుపేదలకు వైద్య పరీక్షల భారాన్ని తగ్గించేందుకు వికారాబాద్‌లో తెలంగాణ డగాయగ్నోస్టిక్ హబ్‌ను ఏర్పాటు చేశారు. వికారబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాగ్నోస్టిక్ హబ్ పరిధిలోకి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు, చేవెళ్ల, వికారాబాద్ జిల్లా బంట్వారం, బషీరాబాద్, బొంరాస్‌పేట్, షాబాద్ మండలం చందనవెల్లి, వికారాబాద్ జిల్లా చనుగోముల్, చిట్యాల్, దారూరు, దోమ, కోడంగల్ పీహెచ్‌సీలు ఉన్నాయి.అలాగే కొందర్గు, కోట్‌పల్లి, కుల్కచర్ల, మర్పల్లి, మొయినాబాద్, మోమిన్‌పేట, నాగసముద్రం, పీహెచ్‌సీలు ఉన్నాయి. పరిగిలోని కమ్యూనిటీహెల్త్ సెంటర్‌తో పాటు పెద్దేముల్, పూడూరు, రామయ్యగూడ, షాబాద్, శంకర్‌పల్లి, సిద్దిలూరు పీహెచ్‌సీలు, తాండూరు డీహెచ్‌తో పాటు యూపిహెస్‌సీలున్నాయి. తాండూరు ఎంసిహెచ్ తాండూరు పీహెచ్‌సీ, వికారాబాద్‌లోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, యాలల పీహెచ్‌సీ. తాండూరు, కొడంగల్ బస్తీదవఖనాలు తెలంగాణ డయోగ్నస్టిర్ పరిధిలోకి ఉన్నాయి. జిల్లాలోని 40 ప్రభుత్వ ఆసుపత్రులను ఈ ల్యాబ్‌కు అనుసందానం చేశారు. ఈ సెంటర్‌లో ఒకేసారి రక్త, మూత్ర అవయవ పనితీరు, థైరాయిడ్, లివర్, కిడ్నీ పనితీరు, కొలెస్ట్రాల్, చికున్‌గున్య, మలేరియా, డెంగీ, టైఫాయిడ్, కాల్షియం, సీరమ్ క్రియటిన్, డీహెచ్‌డీఎల్, ఎలక్ట్రరేట్స్, హెచ్‌బిఎస్‌హెచ్‌జీ, వంటి 57 రకాల పరీక్షలు చేస్తారు. వీటితో పాటు ఖర్చుతో కూడుకున్న టీస్కాన్, 2–డి ఈకో, అల్ట్రాసౌండ్, న్యూమోగ్రఫిలాంటి స్కానింగ్ పరీక్షలు కూడా నిర్వహిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి నమూనాలను జిల్లా కేంద్రంలోకి డయాగ్నస్టిక్ సెంటర్‌కు చేరవేసేందుకు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. దూరాన్నిబట్టి రెండు, మూడు రూట్లుగా విభజించారు. ప్రతి రోజు జిల్లా కేంద్రం నుంచి బయలుదేరి పీహెచ్‌సీలు, కమ్యూనిటీహెల్త్ సెంటర్ల నుంచి రక్తనమూనాలను ఐస్‌బాక్స్‌లో పెట్టుకుని తిరిగి మధ్యాహ్నం వరకు ల్యాబ్‌కు చేరుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో రోగిపేరు, వివరాలను నమోదు చేస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలోనే తెలంగాణ డయాగ్నోటస్టిక్ హబ్ సేవలను అందుబాటులోకి తీసుకు రావాలని చేవెళ్ల ప్రజలు కోరుకుంటున్నారు. ప్రస్తుతం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే ల్యాబ్ టెక్నిషియన్ విధులు నిర్వహిస్తున్నాడు. ఇక్కడ పనిచేసే మరో టెక్నీషియన్ డిప్యూటేషన్‌పై మరో చోట విధులు నిర్వహిస్తుంది. రోజుకు కనీసం 300 వరకు రక్త నమూనాలు తీసుకోవడం టెక్నీషియన్ సత్యనారాయణకు భారంగా మారింది. మరో టెక్నీషియన్ నియమించాలని చేవెళ్ల ప్రజలు కోరుకుంటున్నారు.

**గర్భిణులకు స్కానింగ్ కష్టాలు..**
కడుపులో బిడ్డతో 42 కిలో మీటర్ల మేర ప్రయాణం చేస్తున్నారు. నగరానికి వెళ్లి స్కానింగ్ చేయిస్తున్నారు. చేవెళ్లలో పేరుకే పెద్దాసుపత్రి కానీ.. ఇక్కడ గర్భిణులకు అవసరమయ్యే ఆల్ట్రాసౌండ్ మిషన్ లేదు. గత 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం సరఫరా చేసిన యంత్రం పనిచేయడం లేదు. తుప్పు పట్టి పాడవడంతో స్క్రాప్‌కు వేసేశారు. అల్ట్రాసౌండ్‌తో పాటు ఆసుపత్రిలో రేడియాలజిస్టు లేదు. ముగ్గురు గైనకాలజిస్టులు ఉన్నప్పటికీ.. ఒక్కరు కూడ అందుబాటులో ఉండటం లేరు. వారానికి రెండు సార్లు చుట్టపు చూపులా ఇలా వచ్చి అలా వెళుతున్నారు. పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కాలేజీ ఆసుపత్రి దగ్గరలో ఉంటంతో అక్కడికి రెఫర్ చేస్తున్నారు. అక్కడ డెలీవరికీ కోసం అందిన మొత్తంలో గుంజుకుంటున్నారు.

**రూ. 80 లక్షల ఆక్సిజన్ ప్లాంట్ నిరుపయోగం**
కరోనా సమయంలో ఆక్సిజన్ కోసం అల్లాడుతున్న సమయంలో భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) ప్రతినిధులు రూ. 80 లక్షలు ఖర్చు పెట్టి ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. రోజుకు 250 ఆక్సిజన్ సిలిండర్లను ఉత్పత్తి చేసే సామార్థ్యం ఉంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ఆక్సిజన్ సిలిండర్ కొనసాగించేందుకు రూ.10 లక్షలకు పైగా విలువచేసే పెద్ద జనరేటర్‌ను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డొనెట్ చేశారు. ఏ ఒక్క రోజు కూడ ఈ ప్లాంట్‌ను వినియోగించిన దాఖలాలు లేవు. రూ.10 లక్షలు ఖరీదు చేసే జనరేటర్ కూడ ఎండకు ఎండుతూ.. వానకు నానుతూ దర్శనమిస్తుంది. దాతలు ఇచ్చిన మరో జనరేటర్ కూడా వినియోగంలో లేదు.

**ఓవర్ లోడ్‌తో షాట్ సర్క్యూట్...**
చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ వినియోగం పెరిగింది. దానికి తగ్గట్టుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లేదు. దీంతో గత ఏడాది డయాలసిస్ కేంద్రంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ వచ్చి లక్షల విలువ చేసే వైరింగ్ మొత్తం కాలి బూడిదైంది. ప్రస్తుతం లోడ్ పెరగడంతో.. ఉన్న చిన్నపాటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై భారం పడుతోంది. పెద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆసుపత్రి సూపరిండెంట్ ఇప్పటికే విద్యుత్‌శాఖకు వినతులు సమర్పించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటకు అవసరమైన డీడీ కూడా చెల్లించడం జరిగింది. ట్రాన్స్‌పార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలని విద్యుత్‌శాఖ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షినలు చేస్తున్నారు. ఏడాది నుంచి తిరుగతున్నా.. నేటికి విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు విద్యుత్ అధికారులపై మండి పడుతున్నారు. నిరుపయోగంగా ఉన్న ఆక్సిజన్ ప్లాంట్‌కు అవరమైన విద్యుత్‌ను అందించి అందుబాటులోకి తీసుకు రావాలని కోరుతున్నారు.

**తుది దశకు షాద్‌నగర్, ఆమనగల్లు ఆసుపత్రి నిర్మాణాలు..**
షాద్‌నగర్, ఆమనగల్లులో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయి. త్వరగా అందుబాటులోకి తీసుకు వచ్చేలా స్థానిక ఎమ్మెల్యేలు చర్యలు తీసుకుంటున్నారు. షాద్‌నగర్ కమ్యూనిటీ అస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ 2023లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సంవత్సరంలో భవన నిర్మాణం కోసం రూ. 5 కోట్లు మంజూరు చేయడంతో షాద్‌నగర్ పట్టణ శివారులోని లింగారెడ్డిగూడ వద్ద సుమారు 5 ఎకరాల్లో ఆస్పత్రి నిర్మాణం పనులు చేపట్టారు. పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయకపసోవడంతో, చేసిన పనులకు కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించకపోవడంతో మధ్యలో పనులు నత్తనడకన సాగాయి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ తీసుకుని సదరు కాంట్రాక్టర్‌కు పాత బకాయిలు చెల్లించడంతో పాటు, నిర్మాణానికి అవసరమైన మరిన్నీ నిధులు మంజూరు చేయించడంతో పనులు చివరి దశకు చేరుకున్నాయి. పార్కింగ్, ప్రహరి వంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు.

ఇదిలా ఉండగా ఆమనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 2021 డిసెంబర్‌లో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేశారు. అసుపత్రి భవనం కోసం గత ప్రభుత్వం రూ. 17.50 కోట్లు మంజూరు చేసింది. 2024 జూలై 10న ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. పాత భవనాన్ని తొలగించి అదే స్థానంలో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు. తాత్కాలికంగా ఆసుపత్రి డాక్టర్ క్వార్టర్‌లో కొనసాగిస్తున్నారు. భవనం లేని కారణంగా ఆసుపత్రి ఓపీ సేవలకే పరిమితమైంది. ప్రస్తుతం పనులు చివరి దశకు చేరుకున్నాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో పనులు సాగుతున్నాయి. త్వరలో ఆసుపత్రి అందుబాటులోకి రానునంది.

30 పడకలుగా ఉన్న మహేశ్వరం కమ్యూనిటీ హెల్ సెంటర్‌ను 50 పడకల కోసం ఆప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం వైద్య సేవలు అంతంతా మాత్రంగానే ఉన్నాయి. 16 మంది డాక్టర్లకు 12 మంది మాత్రమే ఉన్నారు. ఇబ్రహీపట్నం హెల్త్ సెంటర్‌ను 30 పడకల నుంచి 50 పడకలకు అప్‌గ్రేడ్ అయినప్పటికీ రోగులకు మెరుగైన సేవలు అందటం లేవు. పది మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఐదుగురు మాత్రమే ఉన్నారు.

**వంద పడకల ఆసుపత్రి నిర్మాణంలో సర్కార్ విఫలం: కప్పాటి పాండు రంగారెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు**



వంద పడకల ఆసుపత్రి ఉండి ఉంటే.. క్షతగ్రాత్రులకు చేవెళ్లలోనే మెరుగైన వైద్యం అందేది. బీఆర్‌ఎస్ హయంలో మంజూరైన ఏరియా ఆసుపత్రికి అతీగతీ లేకుండా పోయింది. నిధులు మంజూరైనా నిర్మించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టరేట్‌లో పూర్తి స్థాయి శాఖలు రానే లేవు. జిల్లా ప్రజలకు ఏ శాఖ ఎక్కడ ఉందో కూడా తెలియదు. రంగారెడ్డి జిల్లా నుంచి ప్రభుత్వానికి రెవెన్యూ వస్తుంది కానీ.. జిల్లా అభివృద్ది మాత్రం నిధులు కేటాయించడం లేదు.

**పట్లోళ్లు, పట్నపోళ్లు ఆస్తులు పెంచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదు: రాజ్‌భూపాల్‌గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు**



పట్లోళ్లు, పట్నపోళ్లు ఆస్తులు పెంచుకున్నారే తప్ప చేవెళ్ల అభివృద్ధి ఏమి చేయలేదు. 30 ఏళ్లు చేవెళ్లను పాలించిన సబితా ఇంద్రారెడ్డి ఏమి చేసింది... కనీసం బీజాపూర్ హైవే రోడ్డును విస్తరింపచేయలేదు. చేవెళ్ల సెంటిమెంటుతో అధికారంలోకి ఉంటున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిపించిన కాలె యాదయ్యకు కూడా చేవెళ్ల ఏరియా ఆసుపత్రి నిర్మించాలన్న సోయి లేదు. ఇక నైనా చేవెళ్ల ప్రజలు కళ్లు తెరిచి అభివృద్ధి కోసం ఉద్యమించాలి.

**100 పడకల ఆసుపత్రిని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి: పాలమాకుల జంగయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి**



ప్రజా ప్రతినిధులు, అధికారులు త్వరగా మేల్కొవాలి. మంజూరైన వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి. స్థల సేకరణ త్వరగా పూర్తి చేయాలి. సత్వరమే శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలి. ఏరియా ఆసుపత్రికి సంబంధించి డాక్టర్లు, యంత్ర పనిముట్లను ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన సేవలు అందించాలి. వంద పడకలు లేని కారణంగా ఇటీవలే మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చింది. ఇక్కడ ఆసుపత్రి ఉండి ఉంటే.. చికిత్సలు జరిగేవి.

సూర్య
www.suryaa.com




## తొందరలోనే అప్పా జంక్షన్ నుండి మన్నేగూడ వరకు

# నాలుగు లైన్ల రహదారి పనులు పూర్తి చేస్తాం

### ఎమ్మెల్యే టిఆర్ఆర్...

పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 09).
తొందరలోనే అప్పా జంక్షన్ నుండి మన్నేగూడ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ ప్రేమికులు గ్రీన్ ట్రిబ్యునల్‌లో వేసిన కేసును కొట్టివేస్తూ,కోర్టు ఆదేశాలను నవంబర్ 3వ రోజే ఆర్డర్ ఇవ్వడం జరిగిందని నిన్న ఆర్డర్ కాపీ విడుదల చేసిందన్నారు. దీంతో నేషనల్ హైవే అథారిటీ రహదారి పనులను కొనసాగించవచ్చని గ్రీన్ ట్రిబ్యునల్ స్పష్టం చేసిందని తెలిపారు. ఇకపై రహదారి పనులు ఎక్కడా ఆగవని ప్రభుత్వం దీన్ని పూర్తి చేయడంపై కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రతిరోజూ నేషనల్ హైవే అధికారులతో మాట్లాడుతూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నానని పేర్కొన్నారు. ఎక్కడైనా ఆటంకాలు ఎదురైతే స్థానిక ఆర్డీవో సంబంధిత అధికారులతో చర్చించి వాటిని తొలగించే చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. రహదారి పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నా మన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2014కి ముందు అధికారంలో ఉన్నప్పుడు, ఆ సమయంలో ఉపరితల రవాణా శాఖ మంత్రి ఆస్కార్ ఫెర్నాండేజ్ ని, కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డిని, అలాగే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ని కలసి ఈ రహదారి ప్రాజెక్టును మంజూరు చేయించడంలో తను కీలక పాత్ర పోషించానన్నారు. 2014 తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం స్థల సేకరణలో జాప్యం చేయడం, అలాగే పర్యావరణ ప్రేమికులు వేసిన కేసులను పరిష్కరించడంలో ఆలస్యం చేయడం వల్ల రహదారి పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రహదారిపై జరుగుతున్న వరుస ప్రమాదాల విషయాన్ని తీసుకెళ్లినట్లు తెలిపారు. దాంతో ముఖ్యమంత్రి రహదారి బాధ్యతను నాకు అప్పగించి, వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయమని ఆదేశించారని తెలిపారు.

పర్యావరణ ప్రేమికుల డిమాండ్లను, అభ్యర్థనలను వినిపించి, వారితో అనేకసార్లు చర్చలు జరిపాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో, సంబంధిత అధికారులతో కలిసి చర్చించి వారి సమస్యలను పరిష్కరించామన్నారు. నేషనల్ హైవే అథారిటీతో సమన్వయం చేసి కోర్టులో వారి అంగీకారాన్ని పొందగలిగామని అక్టోబర్ 31న గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఎత్తివేయడంతో, వెంటనే చేవెళ్ల ఎమ్మెల్యేతో కలిసి పత్రిక సమావేశాలు నిర్వహించి రహదారి పనులను పునఃప్రారంభించినట్లు తెలిపారు. అయితే, చేవెళ్ల–మీర్జాపూర్ బస్సు ప్రమాదం బాధాకరమని పేర్కొంటూ, "ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా రహదారి పనులను వేగవంతం చేస్తాం. ఈ రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు సురక్షిత రహదారిని అందిస్తామన్నారు. చేవెళ్ల%–%మీర్జాపూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేసిందని, క్షతగాత్రులకు అన్ని విధాలుగా వైద్య చికిత్స అందజేస్తున్నామని తెలిపారు.ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.అదేవిధంగా, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా రహదారి పనులను వేగవంతం చేసి, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.

## అన్నోజిగూడలో అంగరంగ వైభవంగా

# రెండో రోజు ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలు



### జగదంబమాత, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఘనంగా కార్యక్రమాలు

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 09) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ గ్రామంలో నిర్మించిన శ్రీ జగదంబ మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు రెండో రోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ పెరిగింది. వేదపండితుల మంగళధ్వనులు, మంత్రోచ్చారణల మధ్య చండీయాగం ప్రారంభమై ఆలయ పరిసరాలు పవిత్ర వాతావరణంతో మార్మోగాయి. విగ్రహాల జలాధివాసం, మహాన్యాస పఠనం, మంగళహారతి, ధాన్యాధివాసం, ఫలాధివాసం, శయనాధివాసం, ప్రత్యక్షాధివాసం వంటి పరంపరాగత వైదిక కార్యక్రమాలు వరుసగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేసిన సమగ్ర ఏర్పాట్లతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలను వీక్షించే అవకాశం లభించింది. పెద్ద సంఖ్యలో బంజారా గ్రామస్తులు విచ్చేసి ఉత్సవాలకు విశేష రంజకతను తీసుకువచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా పాల్గొని దేవతల అనుగ్రహం కోసం ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ గోవింద్ నాయక్, వైస్ చైర్మన్ విజయ్ సింగ్ నాయక్, ఆలయ ప్రెసిడెంట్ ఆంగోత్ సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి నానావత్ రాకేష్ నాయక్, ఉపాధ్యక్షులు విస్లావత్ రాము నాయక్, కోశాధికారి విస్లావత్ వినోద్, కార్యదర్శి నానావత్ రాజు నాయక్, దేవుసింగ్ నాయక్, ప్రశాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ట్రస్ట్ బోర్డు సభ్యులు నానావత్ బిక్కు నాయక్, నానావత్ జితేందర్ నాయక్, నానావత్ రెడ్యా నాయక్, ధరావత్ కిరణ్ కుమార్, ధరావత్ థార్య నాయక్, గుగులోత్ తారసింగ్ నాయక్, విస్లవత్ జగన్ నాయక్, ఆమ్గోత్ లక్ష్మణ్ నాయక్, నానావత్ రమేష్ నాయక్, విస్లావత్ రామసింగ్ నాయక్, విస్లావత్ లాలు నాయక్, విస్లావత్ రవి నాయక్, నానావత్ తారసింగ్ నాయక్, నానావత్ సంతోష్ నాయక్, విస్లావత్ రూప్ సింగ్ నాయక్, నానావత్ సీతరాం నాయక్, నానావత్ రాజు నాయక్ లతో పాటు అన్నోజిగూడ బంజారా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## అయ్యప్ప దీక్ష చేపట్టిన అయ్యప్ప సేవా సమితి భక్తులు



అయ్యప్ప మాల ధరించిన భక్తులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 09):**
కుల్కచర్ల మండల అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పాలమూరు ఈశ్వర్ గురు స్వామి చేతులమీదుగా అయ్యప్ప సేవా సమితి గురు స్వామి అంగడి. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి మండల దీక్ష చేపట్టారు. కార్తీక మాసం సందర్భంగా 41 రోజుల పాటు మండల కేంద్రంలోని అయ్యప్ప కొండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర, ఆంజనేయస్వామి, లక్ష్మీ, శివాలయంలో నిరంతర పూజలు చేసి డిసెంబర్ 18 న మహా పడిపూజ అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి బయలు దేరి వెళతారు.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు మాలె రాములు గౌడ్, బండని ఆంజనేయులు, పంతుల శ్రీశైలం, శివ కుమార్ గౌడ్, మోర శ్రీనివాస్, చంద్రశేఖర్,గుడాల వెంకటయ్య శర్మ, రాం చంద్రయ్య, గధ, గంట, కత్తి, కన్య స్వాములు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో...

## బాలానగర్ మండలానికి వేతన సెలవులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్,9):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల నిర్వహణ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని బాలానగర్ మండలంలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధిత కార్యాలయాలు, సంస్థలకు ఈ నెల 10 మరియు 11 తేదీలలో వేతనంతో కూడిన సెలవులు ప్రకటించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ సందర్భంగా అధికార యంత్రాంగం ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

- భక్తుల సందోహంతో తూముకుంట ఆలయం కిటకిట



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 9):** మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని భవాని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సాంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణోత్సవాన్ని వీక్షించి ఆధ్యాత్మికానందంలో తేలిపోయారు.

కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.ఎద్దు నగేష్ మాట్లాడుతూ,.. ప్రతీ ఏడాది ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని, ఈ ఆధ్యాత్మిక వాతావరణం తూముకుంట గ్రామానికి ప్రత్యేక గుర్తింపునిస్తుందని తెలిపారు.

## ఘనంగా మాజీ ఛైర్మన్ మధుమోహన్ జన్మదిన వేడుకలు

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (నవంబరు 9): తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ జన్మదిన సందర్భంగా మున్సిపాలిటీ రావిర్యాలలో బీజేపీ పార్టీ శ్రేణులు ,అభిమానులు మధుమోహన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎరుకల శివకుమార్‌గౌడ్ ,నాయకులు కార్యక్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ట్యాంకర్ లారీల అడ్డగింత



### ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలను అడ్డుకున్న గ్రామస్థులు




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 09) : గ్రామ ప్రధాన దారి గుండా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీల వలన దుమ్ము, ధూలీ లేస్తూ రోగాలపాలవుతున్నామంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని నోముల గ్రామంలో ఆయిల్ ట్యాంకర్ లారీలను అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న భారీ వాహనాలపై తక్షణం చర్యలు చేపట్టాలని రెండు రోజుల క్రితమే పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం కూడా అందించామని తెలిపారు. ఆయిల్ ట్యాంకర్ లారీలు గ్రామంలో నుండి రావద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు మార్గంపై 50 టన్నుల నుండి 60 టన్నుల వరకు బరువుతో వెళ్తున్న లారీలు గ్రామస్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయని తెలిపారు. ఓవర్ లోడ్‌తో వస్తున్న లారీలతో గ్రామస్థులతో పాటు, రోడ్డు పక్కనే ఉండే పాఠశాల విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. విద్యార్థులకు భోజనంలో దుమ్ము దూలీ పడుతుందని తద్వారా విద్యార్థులకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఓవర్ లోడ్‌తో వస్తున్న లారీలను చూసి విద్యార్థులు భయంతో వణిపోతున్నారని తెలిపారు. బారీ వాహనాలతో రోడ్డు పక్కనే ఉండే ఇండ్లకు వైబ్రేషన్ వస్తుందని అన్నారు. రోడ్డు గుండా బారీ వాహనాలు వస్తుండడంతో ఓ రైతు పొలం వద్ద కరెంటు స్తంబం కూలడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. గ్రామంలోని దారి గుండా వెళ్లొద్దని ఎన్ని సార్లు చెప్పిన.. లారీలు యథేచ్ఛగా తిరుగుతున్నాయని తెలిపారు. ఆయిల్ కంపెనీ యాజమాన్యం, సంబంధిత అధికారులు వచ్చి సమస్య పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని రోడ్డుపై బైఠాయించారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఆయిల్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో గ్రామస్థులు వల్లూరి ఆంజనేయులు, చింతకింది చక్రపాణి, ఎర్ర అశోక్, పల్లాటి జయానందం, జంగయ్య, రాములు, యాదయ్య, రవీందర్, పాశం వెంకటేష్ గౌడ్, కందకట్ల జైపాల్ రెడ్డి, ఎర్ర అరుణ్ కుమార్, దూసరి శ్రీనివాస్ గౌడ్, మంగళారం యాదయ్య, దానయ్య, సురేష్, పల్లాటి ప్రశాంత్, చింతకింది శంకర్, శివ, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గ్యారిమిషరీఫ్ వేడుకలు



ఆమనగలు, మేజర్ న్యూస్ (నవంబర్09) ఆమనగల్లు పట్టణంలో పీర్ల మసీద్ కాలనీలో మెహబూబ్ సుభాని దర్గా వద్ద ఆదివారం గ్యార్మి షరీఫ్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు అంజుమనే గులాబీ ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు పట్టణం లో ని ముస్లిం మైనార్టీ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మహబూబ్ సుభాని దర్గా నుండి జెండాతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దర్గాలో జెండాను ప్రతిష్టించి మత గురువు ఆఫీస్ మౌలానా వాహేద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, సలాం, దువా ,చేపట్టారు అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామియా మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ మాసూమ్, మైనార్టీ సోదరులు అలీబెగ్, చోటే బెగ్ ,జబ్బార్, బాబా షర్ఫుద్దీన్, సయ్యద్ ఖలీల్,నయీం, రజాక్, అఫ్జల్, షఫీ ఉల్లా, ఎజాస్, అలీమ్, కలీం, అప్సర్, హాఫీజ్, నాసర్, అంజుమనే గులా మే కమిటీ సభ్యులు అక్రమ్ బేగ్, బాబా, బాబా, అజహార్, అబ్బాస్, అమీర్ పాషా, అసద్, అంజద్, సోహెబ్, సోహెల్ ,గౌస్, రావుఫ్,పాషా, ముధసిర్, ముజంమిల్, ఆబేద్, ముబాషిర్, రిజ్వాన్, తదితరులు ఉన్నారు.

## పిలిస్తే పలికే నాయకుడు పామెన భీంభరత్ : జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 9)ః కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిలిస్తే పలికే నాయకుడు పామెన భీంభరత్ అని, ఆయన నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పోరాడే వ్యక్తి అని, ఆయన మరిన్ని పుట్టినరోజు వేడుకలను ఉన్నత పదవుల్లో జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పడాల రాములు,బీర్ల మల్లేష్, కనకమామిడి శ్రీరాంరెడ్డి, బండారి శేఖర్‌రెడ్డి, ఎండీ ఖాజామియా, సుశాంత్, ఇబ్రహీంపల్లి మాజీ వార్డు సభ్యులు రవీందర్‌గౌడ్, యువనాయకులు హరీశ్వర్‌రెడ్డి,బండారి గోపాల్‌రెడ్డి, సాలె శ్రీకాంత్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బురాన్ సురేష్, యూత్‌కాంగ్రెస్ కోఆర్డినేటర్ పైండ్ల ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## మైసిగండి బ్రహ్మోత్సవాల్లో బోనమెత్తిన తహసీల్దార్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 09): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ, శివాలయ రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మ వారికి బోనాలు, బండ్లుతిప్పే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆమనగల్లు మాజీ ఎంపిపి, మైసిగండి మైసమ్మ దేవాలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ పంతూనాయక్, లక్ష్మిసిరోలీ దంపతుల కుమార్తే, కందుకూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఆర్.పి జ్యోతి, అరుణ్‌నాయక్ దంపతులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అంతకుముందు గర్భగుడిలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ఫౌండర్‌ట్రస్టీ లక్ష్మిసిరోలీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్.స్నేహలతల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల భక్తులు మైసమ్మ దేవతకు బోనాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలమూలల నుండి హాజరైన భక్తులు, ఆలయ అర్చక, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి

### – కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 9): ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి కోరారు. ఆదివారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు కర్రోల్ల సరిత, డబ్బు మాధవిల ఇండ్ల స్లాబ్ నిర్మాణం పనులను కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు తమ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు మండలంలోని 22 గ్రామ పంచాయితీల్లో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని, లబ్ధిదారుల ఖాతాల్లో వెంట వెంటనే డబ్బులు జమ అవుతున్నాయని, అందువల్ల లబ్దిదారులు త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని కోరారు. బెస్‌మెట్ నిర్మాణం చేసుకున్న వెంటనే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లేవల్ వరకు నిర్మాణం చేసుకున్న వెంబడే మరో లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మాణం చేసుకున్న వెంటనే ఒక లక్ష 40వేల రూపాయలు లబ్దిదారులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, మరో 60 వేల రూపాయలు ఈజీఎస్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని, ఇంటి నిర్మాణం పూర్తి కాగానే మరో లక్ష రూపాయలతో మొత్తం 5 లక్షల రూపాయలు లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని వివరించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరంగా మారాయని, మండలలోని 22 గ్రామ పంచాయితీలలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సి నర్సింలు, డి యాదయ్య, మాజీ ఎంపిటీసి మంజుల మల్లేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీలత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పి రవికుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 9)ః చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య చేతుల మీదుగా నేడు మధ్యాహ్నం 12ః30గంటలకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారని చెప్పారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 09):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన సమీనా బేగంకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆమె కుమార్తె నర్గీస్ బేగం (18) ఓ కంపెనీలో లేబర్గా ఉద్యోగం చేస్తుంది. ఈనెల 8న రాత్రి 11 గంటలకు ఆమె కుమార్తె కుటుంబ సభ్యులతో భోజనం చేసి నిద్రపోయారు. మరుసటి రోజు 9న సమీనా బేగం ఉదయం 5 గంటలకు నిద్రలేచి చూడగా తన కుమార్తె ఇంట్లో కనిపించలేదు. దీంతో సమీనా బేగం తన కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతం, బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోయింది. దీంతో సమీనా బేగం పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో తన కుమార్తె గుర్తుతెలియని వ్యక్తితో ఫోన్ లో మాట్లాడుతుండగా మందలించానని పోలీసులకు తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిదే ఘన విజయం

### ఎమ్మెల్యే కసిరెడ్డి ఆధ్వర్యంలో చివరిరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయడైరీ చైర్మన్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 09): జూబ్లీహిల్స్ అసెంబ్లి నియోజకవర్గానికి ఈనెల 11న జరుగనున్న ఉప ఎన్నికలో అక్కడి ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయానికి సోపానాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం విజయడైరీ చైర్మన్ ఫోన్‌ద్వారా మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కొలమానంగా నిలువనున్నదని, చివరిరోజు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులతో కలిసి ఆ నియోజకవర్గంలోని ఏ కాలనీకి వెళ్ళినా మెజార్టీ ప్రజలంతా పార్టీలకు అతీతంగా హస్తం గుర్తుకు ఓటువేసి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తామని బాహాటంగా పేర్కొన్నట్లు సాయిరెడ్డి తెలిపారు.

# భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపు

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 09): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్ లు భీమా వ్యక్తం చేశారు ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా... నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి గూడ డివిజన్ లో పలు కాలనీల్లో కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కందూరి యుగంధర్ గౌడ్, ఎస్సీ సెల్ మండల్ ప్రెసిడెంట్ కత్తుల వెంకటేష్, బుక్క పాండురంగారెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, ఎగిరిశెట్టి నరసింహ,ఎగ్గిడి కృష్ణ, మిాగడి శేఖర్, కుమార్, మహేందర్, పి కుమార్,సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో చివరి రోజు ఊపందుకున్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం

### - మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, చౌదరి గూడెం మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:9): ఆదివారం నాడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, చౌదరి గూడెం మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేసినట్టు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘోరంగా ఓడిపో తుంధని ఆయన జోస్యం చెప్పారు. ఏ బస్తీల కెళ్ళిన బి ఆర్ ఎస్ పార్టీ కే ఓటర్లు మొగ్గ చూపుతున్ రని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఈ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఘనవిజయం సాధిస్తుందని ఆయన తెలిపారు. ఈ రోజుతో ప్రచారం ముగుస్తుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, మాజీ జెడ్పటీసీ బంగారు రాములు, బంగారు రామచంద్రయ్య, మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, ఇంద్రా నగర్ అక్రమ్, మాజీ సర్పంచ్ బంగారు గోపాల్, మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్, రావి ర్యా ల జాంగీర్, గొల్ల శ్రీను, పెద్ద కుర్వా మల్లేశ్, తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకరన్న మా నంద్యాతండకు బిటీ రోడ్డు మంజూరీ చేయండి...

### - నంద్యాతండా కు సొంత కర్చులతో మట్టి రోడ్డు ను బాగుచేసిన చందునయక్.



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:9): చౌదరి గూడెం మండల పరిధిలోని నంద్యాతండా గ్రామానికి కాలినడకనవెళ్ళడానికి సైతం ఎక్కడ చూసిన గుంతలు ఉన్నాయని ఆయా తాందా వాసులు బాధ పడుతున్నారు అని ఆయన అన్నారు. ఆదివారం నాడు ఉదయం మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంధునాయక్ తన స్వంత డబ్బుతో రోడ్డు పనులు జే సి బీ తో పూర్తి చేశానని చెందునాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా మన ఎమ్మెల్యే శంకరన్న చోరువ తీసుకొని మా తాండా కు బి టీ రోడ్డు ను మంజూరీ చేసి మా తండా వాసులు కొరుచున్నరని ఆయన కోరారు. బీ టీ రోడ్డు వేస్తే నంద్యాతండ తో పాటు సక్రియ తండా వరకు రోడ్డు మంజూరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ నాయక్, కిషన్ నాయక్, రాములు నాయక్, రాజు నాయక్, పాండు నాయక్, యాదగిరి, మంగ్యనయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఎంపీ పరామర్శ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 9)ః రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి బందప్పా,లక్ష్మి తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు శివలీల, భవానీలను ఆదివారం చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ప్రధానమంత్రి నుంచి ఎక్స్‌గ్రేషియా, విద్యా, ఉద్యోగ అవకాశం కోసం ప్రయత్నం చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు ఆశోక్, అత్తెల్లి ప్రశాంత్‌రెడ్డి, అభిషేక్, పాగా వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కేశంపేటలో అన్నదాన సత్రానికి భూమిపూజ



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 08): కేశంపేట మండల కేంద్రంలోని శ్రీధవళగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్పస్వాములు, ప్రజల సౌకర్యం కోసం అన్నదాన సత్రం నిర్మాణానికి ఆదివారం అయ్యప్పస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితికి దాతలు, భక్తులు అందజేసిన డబ్బులతో సత్రాన్ని నిర్మించనున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. గ్రామంలో అన్నదాన సత్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తిరుమలయ్యగౌడ్, రమేష్, రమణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, స్వాములు యుగంధర్, గోపాల్‌యాదవ్, పవన్‌కుమార్‌రెడ్డి, రవి, గ్రామస్తులు మోహన్‌రెడ్డి, పాండుగౌడ్, అమరేష్‌యాదవ్, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ సన్నిధిలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 09): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ, శివాలయ, రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలకు సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతీనాయక్ ఆధ్వర్యంలో ఈ సంఘం రాష్ట్ర కమిటి నేతలు మైసిగండిని సందర్శించారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాధారం శేఖర్‌గౌడ్, ఉత్సవ నిర్వాహకులు అరుణ్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మైసమ్మ దేవతను దర్శించుకున్నవారిలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతినాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్త్యావత్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్, ఉత్సవ నిర్వాహకులు అరుణ్ నాయక్, రామావత్ భాస్కర్ నాయక్, స్థానిక సేవాలాల్ సేన నాయకులు జర్పుల లక్ష్మణ్‌నాయక్, సీతారాం నాయక్, నాగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యంజాల అర్జున్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 09):జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి తో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో మాగంటి సునీత గెలవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కెసిఆర్ చేసిన మంచి పనులను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు.

# వికారాబాద్‌లో పట్టుబడ్డ 25 కేజీల గంజాయి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 09)**: వికారాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో 26 కేజీల ఎండు గంజాయి పట్టుబడ్డట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం వికారాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో గంజాయి రవాణా జరుగుతుందని, విశాఖపట్నం నుంచి వచ్చే రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్నారనే విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం రైల్వే హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. అయితే రైల్వే ఆసుపత్రి దగ్గర అనుమానంగా(3) బ్యాగుల కనిపించడంతో వాటి గురుంచి చుట్టు పక్కల విచారించగా ఎవరు కూడ తమదని ముందుకు రాలేదని తెలిపారు. బ్యాగులను తెరిచి చూడగా బ్రౌన్ కలర్ టేప్‌తో చుట్టబడిన పాకెట్స్‌లో ఎండు గంజాయి ఉందని తెలిపారు. వాటిని లెక్కించగా మొత్తం 13 పాకెట్లలో 26 కేజీల ఎండు గంజాయి పట్టుబడిందని తెలిపారు. దానిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సీఐ కే శ్రీనివాస్ తెలిపినారు ఇట్టి దాడుల్లో ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి, మరియు వారి యొక్క సిబ్బంది పి.విష్ణువర్ధన్ రెడ్డి, పి.రవికిరణ్, కె.శివప్రసాద్,సి.కుమార్ లు పాల్గొన్నారు.



# తెగ తాగుడే...!

- వీకెండ్‌లో అత్యధికంగా నమోదువుతన్న డ్రంకన్ డ్రైవ్ కేసులు
- రెండు రోజుల్లో 529, అత్యధికంగా 71 రాజేంద్రనగర్‌లోనే
- పట్టుబడుతున్న వారిలో21-30 వయస్సువారే అధికం
- ద్విచక్ర వాహనాలు 417, త్రీ విల్లర్ 24, ఫోర్ విల్లర్ 88 కేసులు నమోదు



చేవెళ్లలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 09) :** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొరడాఝులిపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవలే మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసింది. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మద్యం తాగి నడుపుతున్నవారి వల్లే జరుగుతున్నాయిని పోలీసులు చెబుతున్నారు. డ్రంకెన్ డ్రైవర్ వీకెండ్స్, శని, ఆదివారాల్లో పట్టుబడుతున్న కేసులే ఎక్కువగా ఉన్నాయి. తాగి వాహనాలు నడుపొద్దని హెచ్చరిస్తున్నా.. మందు బాబుల తీరు మారడం లేదు. మద్యం తాగి వాహనాలను నడపడం పరిపాటిగా మారిపోతుంది. ఎన్నిసార్లు తనిఖీలు చేపట్టినా, వాహనాలను సీజ్ చేస్తున్నా గానీ పట్టుబడుతున్నారు. వారిలో ఏమాత్రం మార్పు రావడం లేదు. దీంతో డ్రంకన్ డ్రైవ్‌పై పోలీసులు మరింత పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు, శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని డ్రైవర్ మద్యం సేవించాడా లేదా అనే విషయాన్ని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా చెక్ చేస్తున్నారు. మద్యం సేవించినట్లు రుజువైతే వెంటనే కేసు నమోదు చేస్తున్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 529 మంది పట్టుబడ్డారు. అత్యధికంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్టేషన్‌లోనే 71 కేసులు నమోదయ్యాయి. పట్టుబడిన వారిలో 21 నుంచి 30 ఏళ్ల వయస్సు వాళ్లే 213 మంది ఉన్నారు. అందులో టు వీల్లర్ కేసులే అత్యదికంగా 417 ఉన్నాయి. అలాగే త్రీవిల్లర్ 24, ఫోర్ విల్లర్ 88 ఉన్నాయి.

| పీఎస్ | కేసులు |
|---|---|
| మాధాపూర్ | 27 |
| రాజేంద్రనగర్ | 71 |
| శంషాబాద్ | 40 |
| గచ్చిబౌలి | 42 |
| షాద్‌నగర్ | 42 |
| చేవెళ్ల | 17 |
| నార్సింగి | 15 |
| రాయదుర్గం | 33 |
| మియాపూర్ | 27 |
| కూకట్‌పల్లి | 13 |
| బాలానగర్ | 33 |
| జీడిమెట్ల | 23 |
| అల్వాల్ | 39 |
| కేపీహెచ్‌బి | 54 |
| మేడ్చల్ | 36 |
| ఆర్సీపురం | 17 |
| మొత్తం | 529 |


చేవెళ్లలో ద్విచక్ర వాహనదారుడిని బీత్ఎనలైజర్ ద్వారా చెక్ చేస్తున్న పోలీసలు


షాద్ నగర్‌లో చెక్ చేస్తున్న పోలీసులు


చేవెళ్లలో బీజాపూర్ హైవేల్లో బ్రీత్ ఎనలైజర్‌లో ఊదుతున్న లారీ డైవర్

# ఆర్టీసీ బస్సు ప్రమాదం

- అనాథలైన పిల్లలను ఆదుకుంటా
- తల్లిదండ్రులు కోల్పోయిన హాజీపూర్ అమ్మాయిని నర్సింగ్ చదిస్తాం
- ఒక్కొరికి రూ. 30వేల ఆర్థిక సాయం అందజేత
- చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



యాలాల మేజర్ న్యూస్:(నవంబర్9) చేవేళ్ల మండలం మీర్జాగూడ వద్ద కంకర టిప్పర్ లారీ ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ కు చెందిన అఖిల రెడ్డి,హాజీపూర్ గ్రామానికి చెందిన భార్యా భర్తలు లక్ష్మీ, బందెప్ప, పేర్కంపల్లికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు తమాషా, సాయిప్రియ,నందిని మృతి చెందిన సంగతి తెలిసిందే.ఆదివారం చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి యాలాల మండలం మృతుల కుటుంబాలను పరామర్శించారు.తన సొంత ఖర్చుల నుంచి ఒక్కొక్కరికి రూ. 30వేల చొప్పున ఆర్థిక చేయూతను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వమే రోడ్ల నిర్మాణం చేస్తుందని అన్నారు.త్వరలో రూ.60 కోట్ల నిధులను రోడ్ల నిర్మాణంకు మంజూరు చేయబోతుందని తెలిపారు.అనంతరం కేంద్రం నుంచి రూ. 2లక్షల పరిహారం వారంలో మృతుల కుటుంబాలకు ఇప్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.బాధిత కుటుంబాలకు కూడా న్యాయం జరిగేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి యు రమేష్ కుమార్ మాజీ ఎమ్మెల్యే రత్నం బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మందు బాబులకు అడ్డాగా కళాశాల ప్రాంగణం




**దోమ మేజర్‌న్యూస్ (నవంబర్ 09)**: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాలు మందుబాబుల కు అడ్డలుగా మారాయి. దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ఉన్న ప్రాంగణంలో మందుబాబులు ఆల్కహాలు సేవించి సీసాలను అక్కడే వదిలేశారు. చదువుకునే కళాశాల చుట్టూ ప్రక్కల ఉన్న ఖాళీ స్థలాలను కూడా మందు బాబులు మందు సేవించడానికి వినియోగించుకుంటున్నారు. ఒకపక్క ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గవర్నమెంట్ కు సంబంధించి పరిసర ప్రాంతాల్లో మందు సేవించరాదని చెబుతున్న అవి ఏమాత్రం లెక్కచేయకుండా మందుబాబులు రాత్రి సమయాల్లో ఇలాంటి స్థలాలను ఎంచుకుంటున్నారు. దీనితో స్థానికులు కాలేజీలో స్థలాలను మాత్రం లెక్కచేయకుండా రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న మందుబాబులపై చర్యలు తీసుకోవాలని పలువురు మండిపడుతున్నారు. కావున పోలీసులు ఇలాంటి వాటిపైన దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.






## ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం..!

### స్టీరింగ్ రాడ్డు విరిగి మొరాయింపు

**యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 09)** మండలం పరిధిలోని లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తాలో తాండూరు ఆర్టీసీ డిపో నుండి మహబూబ్ నగర్ ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సుకు ప్రమాదం తప్పింది.బస్సుకు స్టీరింగ్ రాడ్డు విరిగిపోవడంతో మొరాయించింది.ఈ సంఘటన ఆదివారం జరిగింది.తాండూరు ఆర్టీసీ డీపోకు చెందిన ప్రైవేట్ బస్సు(టీఎస్ 34 టీఏ 5454) తాండూరు నుంచి మహబూబ్ నగర్ సర్వీసు అందిస్తోంది.ప్రతి రోజు మాదిరిగానే ఈ బస్సు ఆదివారం ఉదయం ప్రయాణికులతో బయల్దేరింది.గుంతల రోడ్డు కూడా ఉంది.స్టీరింగ్ రాడ్డు విరిగిపోవడంతో ఎలాంటి నష్టం జరగకపోవడంతో బస్సుకు పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు ముందుకు సాగక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు.